విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 01 నవంబరు 2025 8 పేజీలు



శ్రీవారి మెట్టు మార్గంలో..

చిరుతపులి సంచారం

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం శ్రీవారి మెట్టు మార్గంలో చిరుతపులి సంచారంతో చిరుతను చూసి భక్తులు భయాందోళనకు గురయ్యారు. శ్రీవారి మెట్టు మార్గంలో 150వ మెట్టు దగ్గర చిరుత రోడ్డు దాటుతుండగా చూసి భక్తులు భయాందోళనకు గురై భయంతో కేకలు వేసారు. సులబ్ కార్మికులు అధికారులకు సమాచారం ఇవ్వగా టీటీడీ, ఫారెస్ట్ అధికారులు అలెర్ట్ అయ్యారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అధికారులు భక్తులను తగు జాగ్రత్తలుతో గుంపులు గుంపులుగా పంపుతున్నారు.

నవంబర్ 2న..

ఎల్వీఎం3...ఎం 5

రాకెట్ ప్రయోగం

- సాయంత్రం 5 గంటల 26 నిమిషాలకు ప్రయోగం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సతీష్ ధావన్ స్పేస్ (షార్) సెంటర్ నుండి

వార్త 2లో

చిత్తూరు కోర్టులో సంచలన తీర్పు

చిత్తూరు మేయర్ దంపతుల హత్య కేసులో ఐదుగురికి ఉరి

కోర్టు వద్ద తీవ్ర ఉద్రిక్తత - చిత్తూరు నగరంలో 144 సెక్షన్

చిత్తూరు నగర మేయర్ అనురాధ ,ఆమె భర్త కటారి మోహన్ ల హత్య కేసులో ఐదు మంది దోషులకు చిత్తూరు కోర్టు ఉరిశిక్ష విధిస్తూ శుక్రవారం సంచలన తీర్పు వెల్లడించింది. తీర్పు నేపథ్యంలో చిత్తురుకోర్టు వద్ద తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ముందు జాగ్రత్తగా కోర్టు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు. చిత్తూరు నగరంలో శుక్రవారం 144 సెక్షన్ విధించారు. కోర్టుకు వచ్చే ప్రతి ఒక్కరిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి పంపారు. ఈ కేసులో ఐదు గురిపై నేరం రుజువైనట్లు ప్రకటించిన కోర్టు శిక్ష ఖరారు విషయంలో రెండు పర్యాయాలు వాయిదా వేసిన కోర్టు, సుప్రీం కోర్ట్ నిబంధనలు పాటిస్తూ దోషులనుంచి పలు విషయాలను రాబట్టడం వాళ్ళ మానసిక పరిస్థితిని తెలుసుకోవడం , డిఫెన్స్ ప్రాసిక్యూషన్ వాదనలకు న్యాయస్థానం అవకాశం ఇచ్చి దీనికి సంబంధించి నివేదికలను న్యాయస్థానం స్వీకరించి శుక్రవారం శిక్షను ఖరారు చేసేనున్నట్లు ప్రకటించడంతో బాధిత కుటుంబాల్లోనుదో షుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.



వార్త మెయిన్ పేజీలో

సంఘటిత పోరుతోనే..

పెట్టుబడి దారి వ్యవస్థ అంతం

కార్మికుల ఐక్యత, సంఘటిత పోరాటం తోనే పెట్టుబడి వ్యవస్థ అంతం అవుతుందని డాక్టర్ వి.జనార్దన్ పేర్కొన్నారు. పెట్టుబడి దారి వ్యవస్థ సమాజానికి ఒక అవస్థలా, వైరస్‌గా మారిందన్నారు. ఏఐటీయూసీ 106 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం తిరుపతిలో ఘనంగా జరిగాయి.

- వార్త మెయిన్‌లో

- పెట్టుబడి దారి వ్యవస్థ సమాజానికి అవస్థ
- ప్రతి సంక్షోభం పెట్టుబడి దారుడికి వరం.. కార్మికుడికి శాపం
- ఏఐటీయూసీ సెమినార్‌లో డాక్టర్ వి.జనార్దన్

జీడీ నెల్లూరు వైకాపాలో..

ఇద్దరు నేతలపై సస్పెన్షన్ వేటు..



- అసమ్మతి నేతల శిబిరం ఎఫెక్ట్
- పార్టీ క్యాడర్‌లో అలజడి
- ప్రక్షాళన దిశగా అడుగులు

విశాలాంధ్ర -వెదురుకుప్పం: జీడి నెల్లూరు వైఎస్సార్ పార్టీ లో ప్రక్షాళన మొదలైందా.. ఆ పార్టీ అసమ్మతి నేతలు పాల్గొన్న శిబిరమే కారణమా అంటే ఏదిఏమైనా పార్టీ నియమ నిభందనలు ఉల్లంఘించారని ఇద్దరు కీలకమైన నేతలపై ఆ పార్టీ బహిష్కరణ వేటువేసింది. దీంతో వైకాపా క్షేత్ర స్థాయి క్యాడర్‌లో అయోమయం నెలకొంది.

అసలేం జరిగిందంటే... 2లో

గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం

- బాలికపై లైంగికదాడికియత్నం
- వృద్ధుడు పై కేసు నమోదు
- నిందితుడిపై చట్టపరమైన చర్యలు చేపడతాం
- తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

2 లో

రాకెట్ ప్రయోగం

(మొదటి పేజీ తరువాయి) నవంబర్ రెండవ తేదీ ఎల్ వి ఎం 3 రాకెట్ ప్రయోగాన్ని సాయంత్రం ఐదు గంటల 26 నిమిషాలు కు షార్ లోని రెండవ ప్రయోగ వేదిక నుండి ప్రయోగించేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమైనారు. ఈ ప్రయోగం ద్వారా ఇస్రో సి ఎం ఎస్ 03 కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని ప్రయోగించనుంది సి ఎం ఎస్ 3 అనేది బహుళ బ్యాండ్ కమ్యూనికేషన్ ఉపగ్రహం. ఇది భారత భూభాగంతో సహా విస్తృత సముద్ర ప్రాంతంలో సేవలను అందిస్తుంది. దాదాపు 4400 కిలోల బరువు ఉన్న సీఎం ఎస్ 03, భారత భూభాగం నుండి జియో సింక్రోనస్ ట్రాన్స్ఫర్ ఆర్బిట్ కి ప్రయోగించబడే అత్యంత బరువైన కమ్యూనికేషన్ ఉపగ్రహం అవుతుంది. చంద్రయాన్ 3 ప్రయోగానికి కీలకంగా పనిచేసిన మొదట ఎల్విఎం3 రాకెట్ ను ఈ ప్రయోగంలో ఉపయోగిస్తున్నారు. ఈ ప్రయోగానికి సంబంధించి శాస్త్రవేత్తలతో ఇస్రో చైర్మన్ ఎమ్మార్ ఆర్ సమావేశాన్ని గురువారం నిర్వహించి కొండవం ప్రక్రియ, రాకెట్ ప్రయోగ సమయాన్ని అధికార పూర్వకంగా తెలిపారు. ఈ రాకెట్ను శాస్త్రవేత్తలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి ఎటువంటి సాంకేతిక లోపాలు చోటు చేసుకోకుండా పరీక్షించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం

విశాలాంధ్ర-గూడూరు: స్థానికుల వివరాల మేరకు పట్టణానికి చెందిన పెంచలయ్య అనే వ్యక్తి అనారోగ్య కారణంగా స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఓ వార్డులో చికిత్సపొందుతున్నాడు. ఇతనికి తోడుగా వారి కుటుంబసభ్యులు ఉన్నారు. అదే వార్డులో పట్టణానికి చెందిన మరో వ్యక్తి కూడా అనారోగ్య కారణంగా చికిత్సపొందుతు ఉన్నాడు.. ఇతనికి జమీర్ అనే వృద్ధుడు ఉంటున్నాడు. ఈక్రమంలో గురువారం రాత్రి కుటుంబసభ్యులతో ఉన్న బాలిక నిద్రిస్తుండగా వృద్ధుడు బాలికపై లైంగిక దాడికి యత్నించాడు. దీంతో బాలిక కేకలు వేయడంతో ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది, స్థానికులు వృద్ధుడికి దేహశుద్ధి చేసి ఒకటో పట్టణ పోలీసులకు అప్పగించినట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. **పోలీసుల వివరణ:** బాలికపై లైంగికదాడి సంఘటన సోషల్మీడియాలో వైరల్ కావడంతో శుక్రవారం స్థానిక ఒకటో పట్టణ పోలీస్స్టేషన్లో జిల్లా ఎస్పీ సుబ్బ రాయుడు ఈ సంఘటనకు సంబంధించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఏరియా ఆసుపత్రిలో జరిగిన సం ఘటనకు సంబంధించి వచ్చిన ఫిర్యాదుపై కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ కేసుకు సంబంధించి విచారణ చేపట్టామని, నిం దుడిపై చట్టప్రకారం కఠిన చర్యలు చేపడుతామని ఎస్పీ వెల్లడించారు. ఈ విచారణలో ఏఎస్పీ మనోహరాచారి, డీఎస్పీలు గీతాకుమారి, చెంచు బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత స్ఫూర్తికి నిదర్శనం సర్దార్ వల్లభాయ్ పటేల్

విశాలాంధ్ర-పుత్తూరు: భాష మతం ప్రాంతం అనే తేడాలు లేకుండా భారతీయులందరిని ఒకే తాటిపైకి తెచ్చేదిశగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రజల్లో ఐక్యతా స్ఫూర్తిని పెంపొందించారని డాక్టర్ బి. చంద్రమౌళి అన్నారు. అక్టోబర్ 31 శుక్రవారం భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యత దినోత్సవం ను జరుపుకుంటారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ ఉక్కుమనిషిగా ప్రసిద్ధులైన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్రం తర్వాత 562 స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు మరియు అధ్యాపకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐక్యత ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కోటేశ్వరయ్య, ఎన్ ఎస్ ఎస్ అధికారి డాక్టర్ ఎం. శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ బాబురావు, డాక్టర్ కే. శ్రీనివాసులు, డాక్టర్ ఆర్. బి. వాణిశ్రీ, డాక్టర్ కే. శ్రీదేవి, డాక్టర్ పి. గాయత్రి, డాక్టర్ గంగయ్య, పిడి సూర్యబాబు తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని కేవీబీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల సహకారంతో శుక్రవారం నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో కె. ప్రశాంతి (జడ్పీ హెచ్ ఎస్, కాళంగి) మొదటి స్థానం.. పి.తులసి (జడ్పీ హెచ్ ఎస్, కాళంగి)ద్వితీయ స్థానం.. ఎన్.అన్సీ మేరీ (జడ్పీ హెచ్ ఎస్, కేవీబీపురం) మూడవ స్థానంలో నిలిచారు. విజేతలను అధికారులు అభినందించారు.

ఇద్దరు నేతలపై సస్పెన్షన్ వేటు..

(మొదటి పేజీ తరువాయి) వైకాపా ఏర్పడ్డాక దశాబ్ద కాలం పాటు నారాయణ స్వామి ఎమ్మెల్యే గా ప్రాతినిధ్యం వహించారు.రెండవ దఫా ఉపముఖ్యమంత్రి పదవి ఆయన్ని వరించింది.దీంతో తనదైన శైలిలో పనిచేశారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో తనకుమార్తె కృపాలక్ష్మి కి జీడి నెల్లూరు నుంచి ఎమ్మెల్యే టికెట్ రాకుండా అపార్టీ నేతలు కొందరు అడ్డుకున్నా ఆమెకే టికెట్ ఇప్పించడం లో సఫలీకృతం అయ్యారు.అప్పటికే కొందరు రెడ్డి వర్గం అసమ్మతి ఉన్న నేపథ్యంలో ఎన్నికల్లో వైకాపా కు పటిష్టంగా పనిచెయ్యలేదని ప్రచారం సాగింది.వైకాపా ఓటమి అనంతరం కొందరు నేతలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు.ఈక్రమంలో జీడి నెల్లూరు ప్రస్తుత ఎమ్మెల్యే థామస్ గత ప్రభుత్వ హయాంలో నారాయణ స్వామి చేసిన అభివృద్ధి పనులపై కీలక వ్యాఖ్యలు చేస్తున్న నేపథ్యంలో సొంత పార్టీ నేతలు నోరెత్తడం లేదనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. ప్రస్తుత వైకాపా నియోజకవర్గ ఇంచార్జి కృపాలక్ష్మి కూటమి ప్రభుత్వ తప్పొప్పులని ఎత్తిచూపే క్రమంలో ఆమె చేస్తున్న కార్యక్రమాలకు మద్దతుగా కొందరు అసమ్మతి నేతలు కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు.అంతే కాకుండా ఇంచార్జి కి,పార్టీ కార్యక్రమాలకు మద్దతు పలకకుండా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతూ వస్తున్నారని పాలసముద్రం మండలం సీనియర్ నేత శివప్రకాశ్ రాజు, ఆమె సతీమణి ఎంపిపి శ్యామల పై చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి కి కృపాలక్ష్మి లేఖ రాశారు.దీంతో పాలసముద్రం లో శివప్రకాశ్ రాజు నేతృత్వంలో అసమ్మతి నేతలను కూడగట్టి విందులు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గ ఇంచార్జి నియోజకవర్గ పరిధిలోని జరుగుతున్న పార్టీ వ్యతిరేక విధానాలపై పార్టీ రాష్ట్ర అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.దీంతో పాలసముద్రం మండలం కు చెందిన శివప్రకాశ్ రాజు, వెదురుకుప్పం మండలం కు చెందిన ధనంజయ రెడ్డి ని పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. శివప్రకాశ్ రాజు సతీమణి ఎంపిపి గా కొనసాగుతున్న క్రమంలో పార్టీ కి ఆమె అనుచర వర్గం తో రాజీనామాకు సిద్ధమైనట్లు తెలిసింది.ఏది ఏమైనా జీడి నెల్లూరు వైకాపా లో అలజడి వాతావరణం నెలకొందని చెప్పవచ్చు.ఈ పరిణామం ఎలాంటి పరిస్థితి కి దారి తీస్తుందో వేచిచూడాల్సిందే.

ఘనంగా ఏఐటియుసి 106వ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మండలంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 106వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పుత్తూరు మండలం భవన నిర్మాణ కార్మికులు అమాలి కార్మికులు తదితర ప్రాంతాలలో పుత్తూరు మండల అధ్యక్షులు గోపి ఆధ్వర్యంలో ఏఐటియుసి జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా సమితి సభ్యులు డి మహేష్ పుత్తూరు మండల కార్యదర్శి చంద్రబాబు పాల్గొని మాట్లాడుతూ1920 అక్టోబర్ 31వ తేదీన ముంబై మహానగరంలో భారత దేశంలో ఏర్పడ్డ మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర పోరాటంలో కార్మిక వర్గాన్ని సమీకరించి కార్మిక వర్గ ప్రాణ త్యాగాలతో స్వాతంత్ర సాధనలో ముఖ్యమైన భూమిక పోషించింది. ఏఐటియుసి బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు పరుస్తూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పెట్టుబడుదారులకు ఉపయోగపడే రీతిలో వారి కోరికలను అమలుపరిచే విధంగా కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు తీవ్ర ప్రయత్నాన్ని ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తుంది. అందులో భాగంగా 44 కార్మిక చట్టాలను రద్దుపరచి నాలుగు లేబర్ కోడ్ తీసుకురావడం జరిగింది ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 13 గంటలకు పైగా పనిచేయాలని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం మహిళలను రాత్రి షిఫ్ట్లో పని చేయించడం ఇలా అనేక కార్మిక చట్టాలను. పారిశ్రామిక. అధిపతియాలకు ఉపయోగపడే రీతిలో చట్టాలు చేయడం జరుగుతుంది దీనికి వ్యతిరేకంగా పల్లి నుండి ఢిల్లీ దాకా ఏఐటియుసి అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు సాగిస్తుందని సార్వత్రిక సమ్మెలు నిర్వహిస్తుందని కార్మిక వర్గాన్ని చైతన్య పరిచే కార్యక్రమాలను ఏఐటీయూసీ నిర్వహిస్తుంది కార్మికులను ప్రజలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో దశలవారీగా పోరాటాలు చేయడానికి ఏఐటియుసి ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు సెలవు రాజా చారి, రవి, రమేష్, రమణ, సంగయ్య, కైలాసం, గుర్రప్ప, అంకయ్య, కిష్టారెడ్డి,ఈతదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశ కార్యక్రమాలలో స్టేట్ పిసిసి సెక్రెటరీ అనిల్

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెక్రెటరీ బి జె అనిల్ గృహప్రవేశ కార్యక్రమాలు ఇతర శుభకార్యాలలో చురుగ్గా పాల్గొంటు న్నారు. గృహప్రవేశ కార్యక్రమాలలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్ గౌడ్ కుమారులు బిజె అనిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల శుభకార్యాలలో పాల్గొంటూ రాజకీయంగా ఒక ట్రెండును సృష్టించడానికి పావులు కదు కలుపుతున్నట్లు తెలుస్తున్నది. స్థానిక ఎన్నికల దృష్ట్యా ఒక పథకం ప్రకారం మండలంలో జరిగే ప్రతి కార్యక్రమంలోనూ తమదైన శైలిలో ప్రజలకు చేరువయ్యే విధంగా తమ రాజకీయ చతురతను ప్రదర్శిస్తున్నట్లు ఉన్నదని ఇతర పార్టీల నాయకులే బాహాటంగా తెలియజేస్తున్నారు స్థానిక ఎన్నికలలో కీలకంగా మారనున్న జనార్ధన్ గౌడ్ వర్గం సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది.

మహిళ నిజాయితీ

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు సాయి కృష్ణ రెసిడెన్సీ లాడ్జ్ నందు శుక్రవారం కావాలి హేమాద్రి అనే వ్యక్తి సుమారు 20 గ్రాముల బరువైన బంగారు బ్రాస్లెట్ను అనుకోకుండా పోగొట్టుకున్నాడు. ఆ సమయంలో బొమ్మనహళ్ళి, బెంగళూరు నివాసి అయిన పి. రేఖ అనే మహిళకు ఆ బ్రాస్లెట్ దొరకగా, ఆమె నిజాయితీగా వ్యవహరించి వెంటనే తిరుచానూరు పోలీస్ స్టేషన్కు వెళ్లి ఆ బ్రాస్లెట్ పోలీసు అధికారులకు అప్పగించారు. తదనంతరం సిఐ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సదరు బంగారు బ్రాస్లెట్ యజమాని కావాలి హేమాద్రిని గుర్తించి, దానిని అతనికి అందజేశారు. పి. రేఖ యొక్క నిజాయితీని తిరుచానూరు సిఐ సునీల్ కుమార్, పోలీసులు ప్రశంసించారు.

నిబంధనల మేరకు భవన నిర్మాణాలు చేస్తే శక్తి వినియోగం తగ్గుతుంది

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర-తిరుపతి: ప్రభుత్వ నిబంధనల మేరకు నగరంలో భవన నిర్మాణాలు చేయడం వలన శక్తి వినియోగం తగ్గించుకోవచ్చునని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం కచ్చాపి ఆడిటోరియం నందు విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ బృందం తిరుపతిలో జోనింగ్ నియమాలు – శక్తి సామర్థ్య అధ్యయనం పై శుక్రవారం కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ (ఇంచార్జ్), నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతి నగరంలో శక్తి వినియోగం ఏ మేరకు జరుగుతోందనే విషయంపై స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ బృందం సర్వే నిర్వహించారని తెలిపారు. నగరంలో నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేయడం వలన శక్తి వినియోగం ఎక్కువ అవుతోందని అన్నారు. ప్రభుత్వం తిరుపతి నగరంలో పచ్చదనం పెంచి కాలుష్యం రహిత నగరంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తోందని తెలిపారు. నగరంలోని అందరూ పి.ఎం. సూర్య ఘర్ సోలార్ వినియోగిస్తే పర్యావరణ పరిరక్షణ కు ఎంతో ఉపయోగకరం అని తెలిపారు. జాయింట్ కలెక్టర్ (ఇంచార్జ్), నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ అమృత్ సెంటర్ ఆఫ్ అర్బన్ ప్లానింగ్ ఫర్ కెపాసిటీ బిల్డింగ్ ఆధ్వర్యంలో, గృహనిర్మాణ నగర వ్యవహారాల మంత్రిత్వశాఖ నిధులతో విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, "ఎనర్జీ ఎఫిషెన్సీ కన్సిడరేషన్స్ ఇన్ జోనింగ్ రెగ్యులేషన్స్ ఎ స్టడీ ఆఫ్ తిరుపతి" అనే ప్రాజెక్టును చేపట్టిందని తెలిపారు. నగరంలో శక్తి వినియోగంపై సుమారు ఏడు నెల పాటు సర్వే నిర్వహించారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా భవన నిర్మాణాలు చేయడం వలన శక్తి వినియోగం ఎక్కువ అవుతోందని తెలిపారు. నగరపాలక సంస్థ, తుడా పరిధిలో ఆగష్టు నెలాఖరు నుండి శాటిలైట్ ద్వారా భవన నిర్మాణాలను గుర్తించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతులతో భవన నిర్మాణాలు సాగిస్తే శక్తి వినియోగం తగ్గుతుందని తెలిపారు. తద్వారా పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. కార్యశాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తుడా సిపిఓ దేవికుమారి, నగరపాలక సంస్థ ఏసిపి లు మూర్తి, మధు, మునిసిపల్, తుడా అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

మాజీమంత్రిని కలిసిన నేదురుమల్లి

విశాలాంధ్ర-వెంకటగిరి: మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి శుక్రవారం తిరుపతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు వెంకటగిరి పట్టణ, బాలాయపల్లి, డక్కిలి మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్లు పులి ప్రసాద్ రెడ్డి వెందోటి కార్తిక్ రెడ్డి చింతల శ్రీనివాసులురెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు సదా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 106వ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర - రేణిగుంట: మండలంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 106 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రేణిగుంట మండలం జగనన్న కాలనీ,పద్మావతి నగర్,భగత్ సింగ్ కాలనీ తదితర ప్రాంతాలలో ఏఐటియుసి జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కేతరి రాధాకృష్ణ పాల్గొని మాట్లాడుతూ1920 అక్టోబర్ 31వ తేదీన ముంబై మహానగరంలో భారత దేశంలో ఏర్పడ్డ మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర పోరాటంలో కార్మిక వర్గాన్ని సమీకరించి కార్మిక వర్గ ప్రాణ త్యాగాలతో స్వాతంత్ర సాధనలో ముఖ్యమైన భూమిక పోషించింది. ఏఐటియుసి బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు పరుస్తూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పెట్టబడుదారులకు ఉపయోగపడే రీతిలో వారి కోరికలను అమలుపరిచే విధంగా కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు తీవ్ర ప్రయత్నాన్ని ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తుంది. అందులో భాగంగా 44 కార్మిక చట్టాలను రద్దుపరిచి నాలుగు లేబర్ కోడ్ తీసుకురావడం జరిగింది ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 13 గంటలకు పైగా పనిచేయాలని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం మహిళలను రాత్రి షిఫ్ట్ లో పని చేయించడం ఇలా అనేక కార్మిక చట్టాలను పారిశ్రామిక అధిపతియాలకు ఉపయోగపడే రీతిలో చట్టాలు చేయడం జరుగుతుంది దీనికి వ్యతిరేకంగా పల్లి నుండి ఢిల్లీ దాకా ఏఐటిసి అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు సాగిస్తుందని సార్వత్రిక సమ్మెలు నిర్వహిస్తుందని కార్మిక వర్గాన్ని చైతన్య పరిచే కార్యక్రమాలను ఏఐటీయూసీ నిర్వహిస్తుంది కార్మికులను ప్రజలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో దశలవారీగా పోరాటాలు చేయడానికి ఏఐటియుసి ముందుంటుందని తెలిపారుఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యదర్శి కార్తీక్,ఏఐటియుసి నాయకులు పి సెలవా,పి అమ్ములు,శివగామి,బి అమ్ములు,మనీ, శ్రీను, రవి, నవిన్, అయ్యప, హరి తదితరులు పాల్గొన్నారు.

పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలి

- 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలి

విశాలాంధ్ర -చంద్రగిరి : ఏఐటీయూసీ తిరుపతి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు డిమాండ్.ఈరోజు చంద్రగిరి పట్టణంలో టవర్ క్లాక్ వద్ద 11 గంటలకుఆటో కార్మికుల సమక్షంలో 106 వ ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చంద్రగిరి పట్టణ సీనియర్ కామ్రేడ్ రవిచంద్ర ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించడం జరిగింది.అనంతరం కార్మికులను ఉద్దేశించి శ్రీరాములు మాట్లాడుతూ, చంద్రగిరి పట్టణంలో అనేక రంగాలలో కార్మికులు పనిచేస్తున్నారు వారందరికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ నిర్ణయాలు చేయడం చాలా దారుణమని మరియు ఎనిమిది గంటల పని విధానాన్ని యధావిధిగా కొనసాగించాలని ఆటో, అమాలి, వీధి వ్యాపారస్తులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పలు తపాలుగా ధర్నా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అయినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొండు వైఖరి విడనాడాలని లేనియెడల ఈనాటి నుండి రాష్ట్ర ప్రభుత్వం పైన ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులను సమీకరించి మరింత పోరాటాలు ఉధృతం చేస్తామని కొనియాడారు,ఏఐటీయూసీ. చంద్రగిరి ఇన్చార్జి కెవైరాజా మాట్లాడుతూ. పట్టణంలో ఆటో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని చంద్రగిరి వైపు వస్తున్న ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ బస్సులు చంద్రగిరి పట్టణం లోకి రాకుండా హైవే పైన తిరుపతికి వెళుతున్న కారణంగా ఆటో కార్మికు లు ఉపాధి కోల్పోవడం జరుగుతున్నది.ఇప్పటికైనా ఉన్నత అధికారులు దృష్టిలో ఉంచుకొని తిరుపతి వైపు వచ్చే బస్సులన్నీ చంద్రగిరి బస్టాండ్ కు వచ్చి పోవాలని ఏఐటీయూసీగా డిమాండ్ చేస్తున్నాం.లేనియెడల పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వాలకు గట్టిగా బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి చంద్రగిరి ఇన్చార్జి కేవై రాజా,బాల,మణికంఠ, మునయ్య, పరంధామ, రాజేంద్ర, మోహన్ రెడ్డి, అజిత్ తదితరులు పాల్గొన్నారు.అభినందనలతో ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వాటర్ ప్లాంట్ వితరణ

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 1,30,000/- విలువగల ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను స్థానిక రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు లక్కమనేని నందగోపాల్ జ్ఞాపకార్థం అమెరికా లో స్థిరపడిన వారి కుమారుడు లక్కమనేని రాంబాబు ప్రారంభించారు. సుమారు 300 మంది విద్యార్థుల కు మధ్యాహ్న భోజనం సమయంలో మరియు ఇంటర్వెల్ సమయంలో త్రాగు నీటికి ఎంతో ఇబ్బంది పడటం చూసి ఈ ఏర్పాటు చేశారు. వారి దాతృత్వానికి కళాశాల ప్రిన్సిపాల్, స్టాఫ్ మరియు విద్యా ర్థులందరు వారికి ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో లక్కమనేని రాంబాబు తో పాటు పి. సుబ్రహ్మణ్యం రిటైర్డ్ టీచర్, ప్రిన్సిపల్. రవి కుమార్, అధ్యాపకులు .రవీంద్ర బాబు, శేషు, అసిస్టెంట్ గోపాలకృష్ణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర - గూడూరు : కేంద్ర, రాష్ట్ర పాలకులు కార్మిక చట్టాలను హరిస్తూ కార్మికుల శ్రమను జలగల్లా దోచుకుంటున్నారని ఏఐటీయూసీ నాయకులు ధ్వజమెత్తారు. శుక్రవారం గూడూరులో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టవర్ క్లాక్ సెంటర్లో ఏఐటీయూసీ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి. శశి కుమార్ మాట్లాడుతూ కార్మికుల పక్షాన ఎల్లప్పుడూ నిలబడే ఏకైక యూనియన్ ఏఐటీయూసీ అన్నారు. చీకాగో నగరంలో 8 గంటల పని కోసం ఎంతో మంది కార్మికులు తమ రక్తాన్ని చిందించారన్నారు. ఆ రక్తం నుండి పుట్టిన జండాయే ఏఐటీయూసీ ఎర్ర జండా అన్నారు. బీజేపీ పాలకులు కార్పొరేట్ శక్తులకు కార్మికుల శ్రమను దోచి పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక సంక్షేమ నిధులను ప్రభుత్వాలు పక్కదోవ పట్టిస్తున్నా యన్నారు. కార్మికుల కనీస వేతనం 26 వేలు ఉండాలని సుప్రీం కోర్టు ప్రకటించినా పట్టించుకోవడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను అడ్డుకునేందుకు ఐక్య పోరాటాలే శరణ్యమన్నారు.అనంతరం ఇన్సాఫ్ రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా మాట్లాడుతూ ఏఐటీయూసీ ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 44 కార్మిక చట్టాలను ఈ ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ గా మార్చిందన్నారు. కార్పొరేట్ బడా పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా కార్మిక చట్టాను హరించేందుకు ప్రయత్నిస్తే ఏఐటీయూసీ, ఇతర ట్రేడ్ యూనియన్లతో కలిసి పోరాటం చేస్తుందని హెచ్చరించారు. అంతకుముందు ఇన్సాఫ్ నాయకులు జమాలుల్లా చేతులమీదుగా ఏఐటీయూసీ జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి కే. నారాయణ, మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి రాఘవయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి మీరా సాహెబ్, ఆటో యూనియన్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, విద్యానగర్ ఆటో స్టాండ్ నాయకులు షేక్ నజీర్, అశోక్, కస్తూరయ్య, దసయ్య, దయాకర్, ఖాదర్, దుర్గా, హబీబ్, జిలాని, ఫారుఖ్, రసూల్, చెంచయ్య, బాల, దస్తగిరి, శీను, కార్మికులు పాల్గొన్నారు.

మామిడి రైతుల సమస్యకు శాశ్వత పరిష్కారం లేదా

- ఎపి రైతు సంఘం అధ్యక్షులు డా. టి. జనార్దన్

విశాలాంధ్ర -తిరుపతి : .మామిడి పంట రాష్ట్రంలోనే అత్యధికంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పండించడం దేశ, విదేశాలకు మన మామిడి రుచులను చూపించడం మనకెంతో గర్వకారణం. దీనికి మామిడి రైతుల శ్రమ, పట్టుదల, కృషే ప్రధాన కారణం. మామిడి పంటను దృష్టిలో ఉంచుకొని మార్కెట్ యార్డులు, ర్యాంపులు తొలుత ప్రారంభం కాగా పల్ప్ కు కూడా ఉన్న డిమాండ్ రీత్యా వ్యాపార లాభార్జన కోసం గుజ్జు కర్మాగారాలు సైతం వెలిశాయి. శ్రమకు తగ్గ పంట చేతికి అందేందుకు రైతు సస్యరక్షణ చర్యలను చేపడుతూ అధిక దిగుబడుల కోసం ఎంతగానో కృషి చేయాల్సివుంది. అయితే పంట నూర్పిడి సమయానికి శ్రమతో ఏమాత్రం పాత్రలేని దళారీలు, కొందరు వ్యాపారులు, పైపెచ్చు అత్యాశపరులైన గుజ్జుఫ్యాక్టరీ యజమానులు కీలకపాత్ర పోషిస్తుంటారు. రైతు పెట్టుబడి కూడా దక్కకుండా చేసేందుకు వివిధ పద్ధతుల్లో కృత్రిమంగా మార్కెట్ మాయాజాలం బూచి చూపిస్తూ రైతును నట్టేటా ముంచుతున్నారు..దీనితో రైతు ప్రతియేటా కనీస గిట్టుబాటు ధర కోసం రోడ్డు ఎక్కే పరిస్థితి కల్పించారు.ఈ సమస్య శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వాలు కృషి చేయడం లేదు. ఏదో సీజన్లో అధికారులు రైతులతో రెండు, మూడు సమావేశాలు ఏర్పాటు చేయడం, ఉత్తుత్తి ప్రకటనలు ఇవ్వడం,మరీ అవసరం అనిపిస్తే, కంటి తడుపు చర్యగా కొంత ప్రోత్సాహక నిధిని మంజూరు చేయడంతో సరిపెట్టుకుంటున్నారు. ఎంతో కాలంగా రైతులు డిమాండ్ చేస్తున్నట్లు "మామిడి బోర్డ్" ఏర్పాటు చేసి అందులో రైతులకూ భాగస్వామ్యం కల్పించి మెరుగైన యాజమాన్య పద్ధతులు పోషించి,, చీడ, పీడల నుండి విముక్తి కలిగించేలా, ఎగుమతులు ప్రోత్సహిస్తూ, రైతు ఆదాయం రెట్టింపు చేసేందుకు, తద్వారా రాష్ట్రానికి జీఎస్టీ, దేశానికి విదేశీ మారక ద్రవ్యం, సమకూర్చే చర్యలకు అనువుగా ప్రయత్నాలే చేయడం లేదు.

ఉక్కు మహిళ... ఇందిరాగాంధీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు 41వ ఇందిరాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘన నివాళులర్పించడమైనది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇందిరాగాంధీ పేదల అభ్యున్నతి కోసం కృషిచేశారు అన్నారు., బ్యాంకులు జాతీయం, పేదలకు ఇళ్ల స్థలాలు, ఇల్లు కట్టించడం , వ్యవసాయ భూములు కేటాయింపు, సీలింగ్ యాక్ట్ తీసుకొచ్చి భూస్వాములు దగ్గర మిగులు భూములు స్వాధీనం చేసుకొని పేదలకు పంచడం జరిగినది. భారీ పరిశ్రమల స్థాపన, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన చూపిన టువంటి నాయకురాలు స్వర్గీయ ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంట శ్రీనివాసులు రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ ఇన్చార్జి పూల చంద్రశేఖర్, చిల్లకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమయ్య, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగ నాయకులు గుంట మడుగు సుబ్బరామరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావూరు బ్రహ్మయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

విశాలాంధ్ర - గూడూరు: సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఏక్తా దినోత్సవం సందర్భంగా గూడూరు పట్టణంలో పోలీసులు 2కె రన్ నిర్వహించారు.ఏక్ తా దివాస్ ప్రతిజ్ఞ చేయించారు...అనంతరం గూడూరు బైపాస్ సర్కిల్ నుండి టవర్ క్లాక్ సెంటర్ వరకూ కొనసాగిన 2కె రన్ కార్యక్రమంలో పోలీసులు, పలువురు యువత, స్థానిక పౌరులు ఉత్సాహంగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా డీఎస్పీ గీతాకుమారి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ సమగ్రతకు నిలువెత్తు రూపమన్నారు..స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు..ఆయన గొప్ప రాజకీయవేత్త మాత్రమే కాదని, దేశభక్తికి, త్యాగం, అంకితభావానికి నిలువెత్తు నిదర్శనమని, ప్రజలందరినీ ఐక్యంగా ఉంచాలనే ఆయన ఆశయం నేటికీ మనందరికీ స్ఫూర్తినిస్తుందని చెప్పారు. 'రన్ ఫర్ యూనిటీ' ద్వారా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను స్మరించుకుంటూ మన దేశ సమగ్రతను, ఐక్యతను పెంపొందించాల్సిన అవసరాన్ని గుర్తుచేసుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు కిషోర్ బాబు,శేఖర్ బాబు,శ్రీనివాసులు, ఎస్ఐలు తిరుపతియ్య,పవన్, బలరామయ్య, సుబ్రహ్మణ్యం రాజు, షాజహాన్ , పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆచర్ల పార్లపల్లిలో మెడికల్ కాలేజీ విషయంపై సంతకాల సేకరణ

విశాలాంధ్ర -ఓజిలి: మండలంలోని కొండ వల్లిపాడు పంచాయతీ ఆచర్ల పార్లపల్లి గ్రామంలో సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేట్ కరణ పై కోటి సంతకాల కార్యక్రమం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ గడ్డం అరుణా రెడ్డి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి దేశ రెడ్డి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీ లు ఏర్పాటు చేస్తే అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాలేజీలను ప్రైవేట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. ప్రైవేట్ పరం అడ్డుకున్నందుకే కోటి సంతకాల సేకరణలో భాగంగా ఆ చర్ల పార్లపల్లి గ్రామంలో ప్రజల నుండి సంతకాలు సేకరిస్తున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొండూరు వెంకట సుబ్బరాజు, మహిళా అధ్యక్షురాలు పిందుకూరు మౌనిక రెడ్డి, అజంతుల్లా ,పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎస్.కే.ఆర్. డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ ర్యాలీ

విశాలాంధ్ర - గూడూరు : స్థానిక ఎస్కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అధ్యాపకులతో సహా విద్యార్థిని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశ ఐక్యత, సమగ్రత మరియు జాతీయ సంఘీభావాన్ని రాష్ట్రీయ ఏక్తా దివస్ సూచిస్తుందని, దేశ సార్వభౌమత్వం, ఐక్యతను పెంపొందించడానికి సమాజంలో ప్రజలందరికీ అవగాహన కల్పించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలియజేస్తూ విద్యార్థినీ విద్యార్థులు ఉక్కు మనిషిని స్ఫూర్తిగా తీసుకొని ప్రగతి పథం వైపు పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. కోటేశ్వరరావు, అధ్యాపకులు డాక్టర్ కే. శివప్రసాద్, డాక్టర్ శైలజ, డాక్టర్ ఝాన్సీ వాణి, కిరణమై, మైమూన్, కృపా కరుణ వాణి, డాక్టర్ పీర్ కుమార్, రవిరాజు, తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతగా పనిచేయాలి

- ఎంపీడీవో వెంకటరత్నం ఆగ్రహం
- సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: బాధ్యత మరచి విధులు నిర్వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని ఎంపీడీవో వెంకటరత్నమ్మ మండల స్థాయి అధికారులకు ఆగ్రహం చెందారు.మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి అధ్యక్షతన ఎంపీడీవో వెంకటరత్నమ్మ ఆధ్వర్యంలో సాదాసీదాగా జరిగింది.ప్రతీ మూడు నెలలకు ఒక్కసారి గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సమస్యలు మొదలగు అంశాలపై మండల సర్వసభ్య సమావేశం సాదా సీదాగా సాగింది. పలు శాఖ అధికారులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మధుర అంశాలపై సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ఎదుట వారు తెచ్చుకున్న సమాచార చదివి వినిపించి వెళ్లారు. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పై అధికారులను ఈ సమావేశంలో నిలదీస్తారు అనుకుంటె పొరపాటే, ఈ సమావేశంలో ఎంపీడీవో అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ ' మొంథా ' తుఫాను ప్రభావం వల్ల 28 పంచాయతీలలో పరిస్థితులు భిన్నంగా ఉన్నప్పటికీ అధికారులు గుర్తించి సమావేశంలో చర్చికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి నిధులు సమకూర్చుకోవడంలో అధికారులు విఫలమయ్యారన్న ఆవేదన వ్యక్తపరిచారు. క్షేత్రస్థాయిలో అధికారులు గ్రామాలు విధులు నిర్వహించాలి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు నివేదికలు తయారు చేయాలని హితవుపలికికారు. పంచాయతీలలో విధులలో బాధ్యత రహితంగా పనిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం తహసిల్దార్ శ్రీదేవి మాట్లాడుతూ రెవెన్యూ పరిపాలనలో భాగంగా మండల ప్రజలకు రెవెన్యూ సేవలు సక్రమంగానే అందిస్తున్నట్లు వివరించారు. వర్షంలో నష్టపోయిన మూగజీవాల రైతులకు, పాడి రైతులకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించే విధంగా నివేదిక అందించామన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ వెంపల్లి భాస్కర్ యాదవ్ మండల స్థాయి అధికారులు మండల విద్యాశాఖ అధికారి కె రవీంద్రనాథ్, వ్యవసాయ శాఖ అధికారి షణ్ముఖం, వెలుగు సమైక్య అధికారి మునెయ్య, ఉపాధి హామీ అధికారి దేవరి విద్యుత్ శాఖ అధికారి చలపతి, పలుశాఖ ధికారులు హాజరయ్యారు.

రుణాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి

- డిసిసి బ్యాంక్ చైర్మన్ పగడాల రమణ

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని డిసిసి బ్యాంక్ నందు చీఫ్ మేనేజర్ నాగ వేణి ఖాతాదారులతో సమీక్ష సమావేశాన్ని శుక్రవారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిసిసి బ్యాంక్ చైర్మన్ పగడాల రమణ పాల్గొని ఆయన మాట్లాడుతూ డిసిసి బ్యాంకు నందు ఖాతాదారులకు పలు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు అందులో తనక పెట్టుకొనుటకు 3 లక్షల నుండి 5 లక్షల వరకు 12 శాతం వడ్డీతో ట్రేడర్స్ లోన్లు 50 వేల నుండి 3 లక్షల వరకు 12 శాతం వడ్డీతో మంజూరు చేస్తున్నామన్నారు అలాగే ప్రతిరోజు బంగారం ఆభరణాలపై అప్పులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. రైతులకు పంట రుణాలు లక్ష రూపాయలు నుండి 5 లక్షల వరకు రుణం తీసుకోవడానికి రైతుకు అవకాశం ఉందన్నారు పియం సూర్యగర్ పథకం కింద రెండు లక్షల నుండి గరిష్టం 15 లక్షలు వరకు 12 శాతం వడ్డీ తో లోన్ ఇస్తున్నామని చెప్పారు. పిఎంఇన్సూరెన్స్ పాలసీ కింద సంవత్సరానికి కేవలం 436 చెల్లిస్తూ సరిపోతుందన్నారు ఈ పథకం 18 నుండి 50 సంవత్స రాలు వరకు సద్విని యోగం చేసు కోవచ్చన్నారు. అటల్ పెన్షన్ యోజ న లో18 నుండి 40 ఎల్ల మధ్య వయస్సు గల వారు 20 సంవత్స రాలు చందా చెల్లిస్తే 1000 రూపాయలు నుండి 5000 వరకు పెన్షన్ పొందవచ్చునని తెలియజేశారు ఇలా పలు రకాలుగా డీసీసీ బ్యాంకు నుండి ఖాతాదారులకు ప్రజలకు రుణాలు అందిస్తు న్నామని వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలి యజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంక్ సూ పర్వైజర్ శ్రీకాంత్ సంఘం డైరెక్టర్ కోలాట రమణ రైతులు ఖాతాదారులు పాల్గొన్నారు.

మనమంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ముందుకు సాగాలి

విశాలాంధ్ర - కార్వేటి నగరం : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏకతా దినోత్సవం ఘనంగా జరిగింది. భారతదేశం సమిష్టిగా ఉండడానికి పాటుబడిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్దార్ అట్ 150 పాదయాత్ర విద్యార్థులతో కలిసి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధ్యాపకులు అందరి చేత ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనుంజయ రెడ్డి రాష్ట్రీయ ఏకతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బాలసుబ్రమణ్యం ఆచారి, లతా, సుబ్బారావు, రఘురాం, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సమైక్యతే దేశ భవితకు మార్గం మన జీవనధర్మం

- దిది చిట్టి బాబు కొల్లా విశ్రాంత డైట్ ప్రిన్సిపాల్

విశాలాంధ్ర - కార్వేటినగరం : స్వతంత్ర భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారంజిల్లా విద్యా శిక్షణ సంస్థ కార్వేటి నగరంలో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని వేడుకగా జరుపుకొని సర్దార్ పటేల్ గారికి ఘన నివాళులు అర్పించారు .సర్దార్ పటేల్ 150 వ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ డైట్ ప్రిన్సిపాల్ చిట్టిబాబు కొల్లా మాట్లాడుతూ, దేశ విభజనానంతర పరిస్థితుల్లో సర్దార్ పటేల్ వాస్తవిక దృక్పథం దృఢత్వాలే భారత ఉపఖండం విచ్ఛిన్నం కాకుండా నిరోధించాయి. 560 పైగా సంస్థానాలను ఏకతాటిపైకి తెచ్చి ఒకే రాజకీయ గొడుగు కింద వాటిని విలీనం చేసిన ఘనత సర్దార్ పటేల్ దే అని తెలియపరిచారు.సమైక్యతా భావన తరతరాల చైతన్యంగా ఉండాలన్నదే సర్దార్ పటేల్ ఆశయం. సమైక్యతే దేశ భవితకు మార్గము, మన అంతిమ లక్ష్యం. ఇదే ఏక్ భారత్ భారత్ స్ఫూర్తి. పటేల్ నిర్దేశాన్ని శిరసావహిస్తూ దేశ ఐక్యత ప్రస్థానంలో మనమందరం భాగస్వాములు కావాలి. అప్పుడే ఈ ఉక్కు మనిషికి నిజమైన నివాళి అర్పించినట్లు అని విద్యార్థులకు తెలియచెప్పారు జయంతి కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ దామోదరమ్, అధ్యాపకులు, ముఖ్యఅతిథి చిట్టిబాబు కొల్లా, బ్రహ్మానంద రెడ్డి, రెడ్డిమస్తాన్, లక్ష్మయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: స్థానిక శ్రీకాళహస్తి పట్టణంలో శుక్రవారం ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి, నంది సర్కిల్ ఆటో స్టాండ్, టూ టౌన్ హైవే ఆటో స్టాండ్,సివిల్ సప్లై గోడౌన్ తదితర ప్రాంతాలలో ఏఐటియుసి జెండా ఆవిష్కరణ జరిగింది. ఏఐటియుసి ఏరియా కార్యదర్శి తొండు మల్లికార్జున్ ఆధ్వర్యంలో లక్ష్మణ్ రెడ్డి జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సీపీఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పాల్గొని మాట్లాడుతూ1920 అక్టోబర్ 31వ తేదీన ముంబై మహానగరంలో భారత దేశంలో ఏర్పడ్డ మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర పోరాటంలో కార్మిక వర్గాన్ని సమీకరించి కార్మిక వర్గ ప్రాణ త్యాగాలతో స్వాతంత్ర సాధనలో ముఖ్యమైన భూమిక పోషించిందని తెలిపారు. ఏఐటీయూసీ బ్రిటీస్ కాలంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలనుకేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రద్దు చేస్తూ పెట్టబడుదారులకు ఉపయోగపడే రీతిలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 13 గంటలకు పైగా పనిచేయాలని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం సరికాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో దశలవారీగా పోరాటాలు చేయడానికి ఏఐటియుసి ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తి రవి, పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి, శ్రీకాళహస్తి మండల కార్యదర్శి మించల శివకుమార్, ఏఐటియుసి నాయకులు శివ, మురళి,జనార్ధన్, అయ్యప్ప,పాండు, పుట్టయ్య దిలీప్,గిరి దయాకర్ నాయుడు, శ్రీహరి, మున్సిపల్ శానిటైజర్ వర్కర్స్ హరి,జాను,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిముని చెందు ,వినయ్,మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు పది మంది ఎంపిక

విశాలాంధ్ర-పాకాల: స్థానిక పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాలో పదిమంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ తెలిపారు. టీవీఎస్ ఇండాన్ కంపెనీ నిర్వహించిన ఇంటర్వ్యూలో వీరు సెలెక్ట్ అయ్యారని, ఎంపికైన వారికి అక్కడే నియామక పత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మానసామని, వివిధ కంపెనీల ప్రతినిధులు వాసు, కిషోర్, గురు ప్రసాద్ అధ్యాపకులు రాజశేఖర్ రెడ్డి, ఈశ్వర్ బాబు, వినోద్, చిట్టి కళావతి, రమణమ్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దివంగత భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ సేవలు మరువ లేనివని పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సముద్రాల బత్తెయ్యనాయుడు కొనియాడారు. శ్రీకాళహస్తిలోని తన కార్యాలయంలో శుక్రవారం ఇందిరా గాంధీ వర్ధంతిని ఆయన కాగ్రెస్ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఇందిరా గాంధీ చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రధానమంత్రిగా ఆమె దేశానికి చేసిన సేవలను బత్తెయ్య నాయుడు ఈ సందర్భంగా వివరించారు. ఇక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో కూడా వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు నాగూరయ్య, రాజయ్య, సురేంద్రరెడ్డి, ఆటోని, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-రామకుప్పం: మండల పరిధిలోని చెల్దిగానిపల్లి, కొంగనపల్లి, బైపరెడ్డపల్లి, రాజుపేట, తదితర పంచాయతీల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తీసుకోవాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ముఖ్య నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి ఆనంద రెడ్డి మరియు మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ సీతాపతి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, సింగిల్ విండో చైర్మన్ మహ్మద్ రఫీ, కొంగనపల్లి పంచాయతీ అధ్యక్షులు మునిస్వామి శెట్టి, ఐటీడీపి మండల అధ్యక్షుడు సురేష్, ఆదిల్ బాషా, చాన్ బాషా, మంజునాథ్, సుబ్రి, బాలు, పంచాయతీల ఇంచార్జులు, బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇంచార్జీలు పాల్గొన్నారు

ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్‌కు పరామర్శ

విశాలాంధ్ర-పుంగనూరు: మండలంలోని పాలెంపల్లి గ్రామా నికి చెందిన రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్ అయిన టిడిపి నాయకులు కృష్ణ నాయక్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తన నివాసంలోనే ఉండిపోవడంతో శుక్రవారం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి మండల పార్టీ టిడిపి అధ్యక్షులు మాధవరెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయనను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సమీపతి యాదవ్ ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు సివిరెడ్డి పోలీస్ గిరి ప్రసాద్ స్వామి జనసేన పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్ జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ కార్యదర్శి చైతన్య మనీ హరి దినేష్ పవన్ ప్రకాష్ పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-పాకాల: ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పాకాల పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏఐటియుసి మండల కార్యదర్శి ఎం.ప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ నేటితో 105 వసంతాలు పూర్తిచేసుకుని 106వ వసంతంలోకి అడుగు పెట్టిందని గుర్తు చేశారు. స్వాతంత్ర ఉద్యమంలో ఏఐటియుసి ప్రముఖ పాత్ర పోషించినట్లు తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం ఎన్నో పోరాటాలు చేసి కార్మిక చట్టాలను సాధించిందన్నారు. అయితే ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కార్మిక వ్యతిరేక చట్టాలను అవలంబిస్తున్నాయని నాలుగు లేబర్ కోడ్ల ను రద్దుపరిచి 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయల గా నిర్ణయించాలని ఔట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రహీం, ముషీర్, ఖాదర్, శీను, పురుషోత్తం, ఆంథోనీ, శోభన్ బాబు, గణేష్, రాజు పాల్గొన్నారు.

మురుగు నీటిని తొలగించిన అధికారులు

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరం మండలం కేయం పురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు కూత వేటు దూరంలో చెరువును తలపిస్తున్న రోడ్డు అనే వార్త శు క్రవారం ప్రచురించబడినది. ఈ వార్తకు స్పందించిన ఇంచార్జ్ ఎంపీడీవో విద్యావతి ఆదేశాలతో పంచాయతీ కార్యదర్శి కనకరాజు, పట్టెం సోమశేఖర్ యాదవ్, గోపాల్ రెడ్డి దగ్గరుండి ఆ రోడ్లో ఉన్న మురుగ నీటిని తొలగించడం జరిగింది ఆ మురుగ నీటిని దూర ప్రాంతంలో వెళ్ళేటట్లు చర్యలు చేపట్టి మురుగునీరు లేకుండా శుభ్రం చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, ఆ వీధి వాసులు, ద్విచక్ర వాహన దారులు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-తొట్టంబేడు: మండలంలోని చిట్టతూరు పంచాయతీలోని గణపతి పురం గిరిజన కాలనీ వాసుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని జనసేన నాయకులు హామీ ఇచ్చారు. పార్టీకి చెందిన నాయకులు కొందరు శు క్రవారం కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ నాయకులు అడిగి తెలుసుకున్నారు. 30 కుటుంబాలు గత 35 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాయని, అయితే రోడ్లు, మురుగు కాలువలు, వీధి లైట్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. నివాసం ఉంటున్న ప్రాంతానికి పట్టాలు ఇప్పించాలని, పక్కా గృహాలు నిర్మించి, రోడ్లు, కాలవలు ఏర్పాటు చేయాలని కోరారు. కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నామని ఉపాధి అవకాశాలు కల్పించాలని కూడా కోరారు. ఈ సమస్యలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో చర్చిస్తామని ఆ పార్టీ నాయకులు చంద్రశేఖర్, చిరంజీవి, సీను, తేజ, మణి, గోపి గిరిజనులకు హామీ ఇచ్చారు.

బీటెక్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు నగరంలోని శీతమ్స్ ఇంజనీరింగ్ కాలేజీ లో ఓ విద్యార్థిని ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించింది. గంగాధర్ నెల్లూరు మండానికి చెందిన బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని కాలేజీ బిల్డింగ్ పైనుంచి శుక్రవారం ఉదయం దూకేసింది. దీంతో తీవ్రంగా గాయపడిన ఆ యువతిని చిత్తూర్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వేలూరు సీఎంసికి రెఫర్ చేశారు. చిత్తూరు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ యువతి ఆత్మహత్య యత్నానికి పాల్గొనడానికి కారణాల గురించి తెలియాల్సిందని దీనిపై విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శీతమ్స్ కళాశాల పై చర్యలు చేపట్టాలి

ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా ప్రధానకార్యదర్శి ప్రవీణ్ కుమార్ డిమాండ్

విశాలాంధ్ర-చిత్తూరు: శీతమ్స్ కాలేజీలో విద్యార్థి ఆత్మహత్యయత్నానికి పాల్పన ఘటనపై కళాశాల పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.సీతమ్స్ కాలేజీలో బీటెక్ 3వ సంవత్సరం ఈసీఈ చదువుతున్న విదార్థిని 3వ ఫ్లోర్ నుండి దూకి ఆత్మహత్యయత్నం చేసుకున్నారు దీనికి గల పూర్తి కారణం కాలేజీ యాజమాన్యమేనని తెలిపారు. శు క్రవారం ఉదయం లాబ్ ఇంచార్జి గవిద్యార్ధినిని లాబ్ లోనికి పరీక్ష రాయడానికి అనుమతించలేదని నేను నా విద్యార్థి ఆత్మహత్య యత్నానికి పాల్పద్దారని పేర్కొన్నారు. సీతమ్స్ కాలేజీలో ఫీజులు కట్టకపోతే క్లాసులకు అనుమతించకుండా విద్యార్థులను వేధిస్తున్నారని ఈ విధంగా విద్యార్థులను వేధించి వారి ప్రాణాల మీదకి తెస్తున్న సీతమ్స్ కాలేజీ మేనేజ్మెంట్ పైన క్రిమినల్ కేసు నమోదు చేసిన ఆత్మహత్యకు పాల్పడినటువంటి విద్యార్థికి పూర్తి వైద్య ఖర్చులు కాలేజీ మేనేజ్మెంట్ పెట్టుకోవాలని ఏఐఎస్ఎఫ్గా డిమాండ్ చేశారు రేపటి నుండి సీతమ్స్ కాలేజీలో జరుగుతున్న టువంటి ఫీజుల దోపిడి పైన ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడుతాం అని జిల్లా ప్రధానకార్యదర్శి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

గృహప్రవేశ వేడుకకు టిడిపి ఇన్-చార్జ్

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని టిడిపి సీనియర్ నాయకులు ఎస్సీ ఎస్టీ కమిటీ చైర్మన్ రామయ్య నూతన గృహప్రవేశ వేడుకకు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి విచ్చేయడం జరిగింది ఆయన వెంట టిడిపి మాజీ కౌన్సిలర్ ఇబ్రహీం వస్తు పార్టీ నాయకులు కార్యకర్తల తో కలిసి గృహప్రవేశం పూజా కార్యక్రమంలో పాల్గొని టిడిపి నాయకులు రామయ్య దంపతులు ను ఆశీర్వదించడం జరిగింది ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నూతన గృహప్రవేశం చేసిన మా పార్టీ నాయకులు ఆ దేవదేవుని ఆశీస్సులతో అష్టైశ్వర్యాలు కలిగి సుఖ సంతోషాలతో ముందు సాగాలని కోరుతున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశ సమైక్యత ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-పాకాల: భారత దేశ సమైక్యత దేశంలోని పౌరులందరి బాధ్యత అని మగరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత తెలిపారు. శుక్రవారం మగరాల అచల పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 140 వ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవం ను నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశం యొక్క సమైక్యతను, సమగ్రతను కాపాడుకో వలసిన ఆవశ్యకతను ప్రధానోపాధ్యాయురాలు సుమలత విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆదికేశవులు, బాబు, సుల్తాన్, విమల విక్టోరియా, ప్రబోధిని పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలో శుక్రవారం భారత మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ భారత దేశ తొలి మహిళా ప్రధానిగా దేశ అభివృద్ధిలో ఇందిరాగాంధీ కీలకపాత్ర పోషించారన్నారు. పేదరిక నిర్మూలన కోసం 20 సూత్రాల అమలు పథకం, బ్యాంకులను జాతీయకరణ వంటి సంస్కరణలు చేసి దేశాన్ని గాడిన పెట్టిందన్నారు. బడుగు, బలహీన పేద వర్గాలకు గృహ నిర్మాణం చేసి వారికి నీడను ఇచ్చిన ఘనత ఆమెదేన్నారు. అనేక భూసంస్కరణలు చేశారన్నారు. దేశంలో ఆనాటి ఎన్నో సమస్యలను పరిష్కరించి గాడిన పెట్టిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేంద్రరెడ్డి, అంటోని, నవీన్, నాగరాజు, మహేష్, అరుణ్, సారథి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అత్తి వరదరాజస్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా వెలసిన వరద రాజస్వామి ఆలయంలో శుక్ర వారం ఆగమోక్తంగా అత్తి వరదరాజ స్వామి విగ్రహ స్థాపన పూజలు నిర్వహించారు. అందులో స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ధూప, దీప నైవే ద్యాలు సమర్పించారు. ఆలయ ఆవరణలో హోమపూజలు నిర్వహిం చారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఈవో బాపిరెడ్డి, పాలకమండలి సభ్యులు గుర్రప్పశెట్టి, లక్ష్మమ్మ, మురళి, కౌసల్యమ్మ, రాఘవయ్య, విజయమ్మ, ప్రత్యేక ఆహ్వానితురాలు శైలజ, ఆలయ ఏఈవో హేమమాలిని, అనుబంధ ఆలయాల ఇన్ఛార్జి లక్ష్మయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు మనిషికి నివాళులు

విశాలాంధ్ర-తొట్టంబేడు: మండలంలోని దిగువసాంబయ్య పాళెం ప్రాథమిక పాఠశాలలో సర్దార్ వల్ల బాయ్ పటేల్ జయంతి పురస్కరించు కుని శుక్రవారం జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు కయ్యూరు బాల సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాలసుబ్ర మణ్యం మాట్లాడుతూ స్వతంత్ర రాజ్యాలన్నిటిని ఏకతాటి పై నిలిపి భారత దేశంలో విలీనం చేసి జాతీయ సమైక్యతను చాటి చెప్పిన భారత తొలి హెూం శాఖా మంత్రి ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ అన్నారు. ఆయన్ను అందరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త మోహన రాణి, ఆయా మాధవి విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి అధ్యక్షునికి సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టే సాయి ప్రసాద్ ను శుక్రవారం బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీవీ అమరనాథ్ ఘనంగా సన్మానించారు. ముక్కంటి ఆలయ పరిపాలన భవనంలో ఈ సన్మానం జరిగింది. ఈ సందర్భంగా కొట్టే సాయి ప్రసాద్ రు అమరనాథ్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గరికపాటి చంద్ర శేఖర్ బాబు, నవీన్ రాయల్, మహేష్ పాల్గొన్నారు.

ముక్కంటికి బంగారు, వెండి ఆభరణాలు వితరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామికి శుక్రవారం హైదరాబాదుకు చెందిన జి.ఇందిర అనే భక్తురాలు రూ.9.32 లక్షలు విలువ చేసే 96 గ్రాములు బంగారు కాసుల హారం, 650 గ్రాముల వెండి బిందె వితరణగా ఇచ్చారు. ఆలయ ఈవో బాపిరెడ్డి వీటిని స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

విద్యుత్ కార్మికుడు మృతి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: విద్యుత్ వైర్లు మరమ్మతులు చేస్తూ విద్యుత్ షాక్ గురై మృతి చెందిన సంఘటన మండలంలోని లక్ష్మీపురం గిరిజన కాలనీ సమీపంలో శుక్రవారం మామిడి తోటలో చోటు చేసుకుంది. నీర్పాకోట గ్రామ దళితవాడకు చెందిన కిన్నెర సాంబ చిన్నయ్య (41) వెస్ట్ వరత్తూరు విద్యుత్ సబ్ స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్ ఒప్పంద కార్మికుడిగా గత ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్నాడు. మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న లైన్లను సరి చేయడానికి లక్ష్మీపురం గిరిజన కాలనీ సఫిన్ సమీపంలో పొంగూరు వెంకటసుబ్బయ్య నాయుడు మామిడి తోటలో మరమతులకు గురైన విద్యుత్ వైర్లను పనిచేయడానికి వెళ్లాడు. శుక్రవారం ఉదయం 8 గంటలకు సమయంలో పనికి వెళ్ళాడు విద్యుత్ వైర్లు పనిచేస్తున్న సమయంలో 11 కెవి వైర్లు తలపై తగలడంతో విద్యుత్ షాక్ గురై సంఘటన స్థలంలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, అనేకమైన వ్యక్తులు ఫోన్ చేస్తుండగా అందుబాటు రాకపోవడంతో సహ ఉద్యోగి ఆరా తీసుకుంటూ సంఘటన స్థలం కు వెళ్లగా విద్యుత్ షాక్ గురై మృతి చెందడంతో విద్యుత్ ఏ ఈ చలపతి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఏ ఈ, ఎస్సై హరిప్రసాద్ కు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం శ్రీ కాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు, తల్లిదండ్రులు. అన్నదమ్ములు ఉన్నారు.

నో టొబాకో దినోత్సవం ర్యాలీ

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: మండల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నోటుబాకో దినోత్సవాన్ని ఎంఈఓ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుపుకున్నారు. కమ్మనపల్లి రెసిడెన్షియల్ స్కూల్ నందు నోటుబాకో దినోత్సవాన్ని పురస్క రించుకొని ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ లు జనార్దన్ రెడ్డి సుబ్రహ్మణ్యం గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుప్రజ పిడి ప్రవీణ ఎమ్మార్పీ షాబుద్దీన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

త్వరలో అన్ని సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్

మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే అమర్

విశాలాంధ్ర-పలమనేరు: జిల్లాకే తమమానికమైన పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి చేసి త్వరలో 33 ఎకరాలలో అన్ని సౌకర్యాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ ను ఏర్పాటు చేయనున్నట్లు పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచే గాక జిల్లా నుంచి పెద్ద ఎత్తున కూటమి శ్రేణులు హాజరయ్యారు. తొలుత మార్కెట్ యార్డ్ ఆవరణ లోని ఎన్టీఆర్ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ ఆధ్వర్యంలో భారీ కూరగాయల గజమాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించాలంటే మంచి మార్కెటింగ్ సదుపాయం అవసరమన్నారు. రైతుల పండించిన పంటలు సకాలంలో మార్కెటింగ్ చేసుకోగ లిగితే మంచి ధరలను పొందవచ్చని దాన్ని దృష్టిలో పెట్టుకొని ఇక్కడి మార్కెట్ను మరింతగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనికి తోడు సరిహద్దు రాష్ట్రాలతో ఇతర దేశాలకు ఇక్కడి ఉత్పత్తులు వెళ్లేలా కుప్పం నియోజక వర్గం వద్ద కార్గో సేవల ద్వారా రవాణా సదుపాయాన్ని సైతం చంద్రబాబు ప్రభుత్వం కల్పించనుందని వివరించారు. వీటితోపాటు రైతులకు సబ్సిడీ ధరల తో పరికరాలు విత్తనాలతో పాటు అన్ని యంత్రాలను అందించి కూటమి ప్రభుత్వం వారి సంక్షేమము అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఇక గత ప్రభుత్వంలో రైతులను ఏమాత్రం ఆదుకోలేదని నేటి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఏడాదిన్నరలోనే హంద్రీనీవాజలాలను కుప్పం దాకా తీసుకువచ్చి చెరువులు నింపిన ఘనత తమ ప్రభుత్వాన్నిదేనన్నారు. కాబట్టి రైతులు కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. అంతకుముందు రాష్ట్ర హస్తకళల చైర్మన్ మరియు ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ మరియు జిల్లా టిడిపి అధ్యక్షులు సిఆర్ రాజన్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గం కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, రైతులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ పై అవగాహన

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం గంగినేపల్లి పంచాయతీ కేంద్రంలో హ్యూమన్ సివిల్ రైట్స్ గురించి అవగాహన సదస్సును నిర్వహించడం జరిగినది. ప్రతినెల చివరి రోజున మానవ హక్కుల పరిరక్షణలో భాగంగా బడుగు బలహీన వర్గాల కాలనీలలో, గ్రామాలలో వివిధ శాఖల అధికారులు వెళ్లి వారికున్నటువంటి హక్కులు బాధ్యతల గురించి అవగాహన కల్పించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో మండల సబ్ ఇన్స్పెక్టర్ జయశ్రీ రెవిన్యూ ఇన్స్పెక్టర్ దాము పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు గ్రంద్రాజుపల్లె విద్యార్థి

విశాలాంధ్ర-గంగవరం: మండలానికి చెందిన గంద్రాజుపల్లె 8వ తరగతి విద్యార్థి ఎస్.యాసిర్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యాయులు నాగరాజు తెలిపారు. జిల్లా స్థాయిలో గురువారం నిర్వహించిన సెపక్ టక్రా అనే అంతర్జాతీయ క్రీడా పోటీలకు అండర్-14 కేటగిరీ తరపున ఎంపికైనందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజ, వ్యాయమ ఉపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయ బృందం విద్యార్థియాసిర్ కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కాగా ఈ పోటీలు జిల్లాలోని ఎస్.ఆర్.పురం మండలం గంగమ్మగుడి జెడ్పీ హైస్కూల్ లో నిర్వహించారు. రాష్ట్ర స్థాయి సెపక్ టక్రా పోటీలు నవంబర్ 2, 3, మరియు 4 తేదీలలో అనంతపురంలో జరగనున్నాయి.

వినాయక స్వామి సన్నిధిలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-పూతలపట్టు: వినాయక స్వామివారిని కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ముదగల్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని ఆలయ ఏఈఓ రవీంద్రబాబు అందజేశారు. సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, చిత్తూరు కోర్టు సిబ్బంది ఉన్నారు.

జాతీయ సమైక్యత దినోత్సవ ర్యాలీ



విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం లో జాతీయ సమైక్యత దినోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించడం జరిగింది. జాతీయ సమైక్యత దినోత్సవం, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని 3కే రన్ కండక్ట్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పలమనేరు రూరల్ సీఐ పరశు రాముడు బైరెడ్డిపల్లి ఎస్సై జయశ్రీ, జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. త్రీకే రన్ ముగించిన అనంతరం పురవీధులలో సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధిల్లాలి అంటూ విద్యార్థినీ విద్యార్థులు పోలీసు, విద్యాశాఖాధిపతులు ఉపాధ్యాయులు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగినది.

చెంచులక్ష్మీ కాలనీలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణ శివారులో గల చెంచులక్ష్మీ గిరిజన కాలనీలో స్టెప్స్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సంస్థ నిర్వాహకులు డాక్టర్ ప్రమీలమ్మ ఈ సందర్భంగా గిరిజనులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. స్టెప్స్ మేనేజర్ భాస్కర్, ఏఎన్ఎం మౌనిక, అవుట్ వర్కర్స్ సునీత, కళావతి, కీర్తి పాల్గొన్నారు.

రీ సర్వేలో రైతులకు సమస్యలు లేకుండా చూడాలి

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: మండలం లోని ఆత్మకూరు హరిజనవాడ నందు ఏర్పాటు చేసిన పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మండల తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలు తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఎస్సీ మరియు ఎస్టీ లకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అని విచారించారు. మండల అభివృద్ధి అధికారి మనోహర్ గౌడ్, ఏఎస్ఐ మురళి ప్రసాద్, సర్పంచి జయచంద్ర రెడ్డి, మండల సర్వేయర్ గణేష్, వీఆర్వో ఫాతిమా, పంచాయతీ కార్యదర్శి సురేందర్ రెడ్డి మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వెంకటగిరి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-వెంకటగిరి: పాలనా సౌలభ్యంతోపాటు భౌగోళిక, సాంస్కృతిక అనుబంధం ప్రాతిపదికగా తీసుకొని వెంకటగిరి అర్బన్, రూరల్, డక్కిలి, బాలాయపల్లి మండలాలతో కలిపి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌కు వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి శుక్రవారం వినతి పత్రం అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మణం

విశాలాంధ్ర-వి. కోట: వి. కోట - పేర్నంబట్ 75వ జాతీయ రహదారి పై రామతీర్థం గ్రామ వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా ఇరువురు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. వివరాల్లోకి వెళితే తమిళనాడు రాష్ట్రం పెర్నంబట్ కు చెందిన అహ్మద్ అలీ భార్య జబీన్ తాజ్. కుమారుడు మాజ్ తో కలసి ద్విచక్ర వాహనం పై కర్నాటక రాష్ట్రం కే.జీ. ఎఫ్ కు బయలు దేరాడు. అయితే మార్గమధ్యంలో రామతీర్దం సమీపంలో జాతీయ రహదారిపై ట్రాక్టర్ రివర్స్ చేస్తున్న సమయంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఢీకొన్నట్లు తెలుస్తోంది. దీంతో వాహన చోదకుడు మహ్మద్ ఆలీ సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందగా భార్య జబీన్ తాజ్, కుమారుడు మాజ్ స్వల్ప గాయాలతో బయట పడ్డారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టు మార్టం కు తరలించారు.

నూతన మార్కెట్ కమిటీలో మండలం నుండి నలుగురు డైరెక్టర్లు

విశాలాంధ్ర-వి.కోట: పలమనేరు వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీలో మండలం నుండి నలుగురు డైరెక్టర్లు నియమించబడ్డారు. శుక్రవారం పలమనేరు లో జరిగిన నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి డైరెక్టర్లతో పాటు తెలుగు దేశం పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. కాగా మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా కె.వి. రెడ్డప్ప, డి.కె. ప్రియా, రఘు, సోమశేఖరు ప్రమాణ స్వీకారం చేయగా స్థానిక శాసనసభ్యులు ఎన్.అమర్నాథరెడ్డి సన్మానించారు. సీనియర్ నాయకులు రామచంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర వేర్ హౌసింగ్ డైరెక్టర్ రంగనాథ్, వి. కోట సింగిల్ విండో ఛైర్మన్ నారాయణ స్వామి, ముదరందొడ్డి సింగిల్ విండో ఛేర్మెన్ హరినాథ్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డ్కెరెక్టర్ ఆర్. ధీరజ్, క్లస్టర్ ఇన్చార్జి రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధులు, చౌడప్ప, కుప్పం రెస్కోడైరెక్టర్ చంద్రారెడ్డి, లక్ష్మణ్, ముకుంద నాయుడు, సతీష్ అమర, పాల వెంకట్రామప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న మరో లారీ

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు మండలం చిత్తూరు కడప జాతీయ రహదారి తలుపుల పల్లి బస్టాప్ వద్ద శుక్రవారం వేకువ జామున రహదారిపై ఆగి ఉన్న లారీని మరో లారీ ఢీకొనడంతో లారీ డ్రైవర్ కి తీవ్ర గాయాలు అయ్యాయి. డ్రైవర్ ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

బోయకొండలో రాహుకాల అభిషేక పూజలు

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయము నందు ప్రతి శుక్రవారం రాహు కాల అభిషేక పూజలు నిర్వహించుట ఆనవాయితీగా వస్తున్నది. ఉచిత అన్నదానం వచ్చిన భక్తులకు ప్రతి శుక్రవారం భోజన వసతి నిర్వహిస్తున్నారు. పూజలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు కండువా అమ్మవారు ప్రతిమగల బ్యాగును పూలు గాజులు, జాకెట్, అందజేస్తారు. ఆలయ ఈవో ఏకాంబరం బోయకొండకు వచ్చిన భక్తులకు త్రాగినీరు తీర్థప్రసాదాలు అందరికీ అందేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సమావేశం

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలం లోని దుర్గ సముద్రం సచివాలయం నందు శుక్ర వారం ఎస్సీ ఎస్టీ మాంటింగ్ సమావేశాన్ని డిప్యూటీ తాసిల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించారు పంచాయతీలోని ఎస్సీ ఎస్టీ సమస్యలను పరిష్కార దిశలు ఎప్పటికప్పుడు నిర్వహించాలని భూ సమస్యలు పెన్షన్లు ఎన్టీఆర్ గృహాలు నిరుపేదలకు అందరికీ అందేలా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో పంచాయతీ సెక్రెటరీ సర్పంచ్ సచివాలయ సిబ్బందిఎస్సీ ఎస్టీ కులాలకు సంబంధించిన అందరూ సమావేశంలో పాల్గొన్నారు

ప్రాజెక్టు పరిసరాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కార్వేటినగరం: ఎక్కువగా కురిసిన వర్షాలకు కృష్ణాపురం జలాశయంలో శుక్రవారం రాత్రి 9 గంటలకు నీటిని విడుదల చేయనున్నట్లు ఇరిగేషన్ ఏఈ పిఎస్ భాస్కర్ రాజీవ్ అన్నారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ జలాశయం చుట్టుప్రక్కల ప్రాంతాలకు ప్రజలు ఎవరు వెళ్లకూడదని పేర్కొన్నారు. నీటిని విడుదల చేసేటప్పుడు సైరన్ మోగించడం జరుగుతుందన్నారు. ఎగువ ప్రాంతాల నుండి డ్యామ్ లోకి నీరు చేరుతుండడంతో నీటి సామర్థ్యం పెరుగుతూ ఉందన్నారు. డావ్ పూర్తి సామర్థ్యం నీరు ఉండడంతో రైతులు, ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ ఐక్యత దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-రేణిగుంట: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం స్థానిక డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రేణిగుంట పట్టణంలోని పాఠశాలల విద్యార్థులు, పంచాయతీ, రెవెన్యూ, పోలీస్ అధికారులతో కలిసి పాత ఈనాడు కార్యాలయం నుండి ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీదుగా అంబేద్కర్ కూడలి వరకు రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు. డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐక్యత దివాస్ గురించి ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం భావితరాలని దేశ సమగ్రత, ఐక్యత గురించి తెలియజేయడం,ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకోవాలని ఈ ర్యాలీ నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర, సీఐ జయచంద్ర, ఎస్సై సుధాకర్ పాల్గొన్నారు.

ఎస్సై సుమన్ ఆధ్వర్యంలో విద్యార్థుల భారీ ర్యాలీ

విశాలాంధ్ర-ఎస్ఆర్ పురం: జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని కొత్తపల్లి మిట్ట కూడలిలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్.ఆర్.పురం పోలీస్ స్టేషన్ ఎస్సై సుమన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విజయ వాణి పబ్లిక్ స్కూల్, విశ్వేశ్వర జూనియర్ మరియు డిగ్రీ కళాశాల విద్యార్థులు జాతీయ పతాకాలు, ప్లకార్డులు పట్టుకుని దేశభక్తి నినాదాలతో పాల్గొన్నారు. జాతీయ ఏకతా దివాస్-ఏక్ భారత్, వర్ధిల్లాలి భారత్" అంటూ విద్యార్థులు నినదిస్తూ ర్యాలీ సాగించారు. ఈ సందర్భంగా ఎస్సై సుమన్ మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ దేశ సమైక్యతకు అద్భుత సేవలు చేశారు. ఆయన చూపిన మార్గంలో నడవడం మనందరి బాధ్యత. జాతీయ ఐకమత్యం దేశ ప్రగతికి మూలస్తంభం అన్నారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పోలీసు సిబ్బంది దేశ సమైక్యతకు అంకితభావంతో ప్రమాణం చేశారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మాక్ అసెంబ్లీ లోకి ప్రవేశించాలంటే వ్యాసరసిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అర్హత పొందుతారని విద్యాశాఖ అధికారులు వివరించారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో నవంబరు 26 తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరిగే మాక్ అసెంబ్లీ ప్రవేశాలకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. మొదటి దశ గ్రామీణ స్థాయిలో పోటీలలో గెలుపొందిన విద్యార్థులను మండల స్థాయిలో ఎంపిక చేసి మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో జరిగిన పోటీలు ఎంపికైన విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయిలో అర్హత సాధించిన విద్యార్థులను మాక్ అసెంబ్లీకి అర్హత సాధిస్తారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీహరి, జయచంద్రారెడ్డి, బాలు, జడ్జిలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మొదటి మండల విద్యాశాఖ అధికారి కె.రవీంద్రనాథ్, రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం, స్థానిక ప్రధానోపాధ్యాయుడు కే.రమణయ్య, ఉపాధ్యాయుల, విద్యార్థులు పాల్గొన్నారు

ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

విశాలాంధ్ర-పాకాల: శుక్రవారం పాకాల పట్టణంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాకాల సిఐ సుదర్శన ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు కలసి ఐక్యతా పరుగు నిర్వహించారు. సుమారు 200 మంది ఈ ఐక్యతా పరుగులో పాల్గొన్నారు.ఈ సందర్భం గా సీ.ఐ సుదర్శన్ ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం భారతదేశానికి మొట్ట మొదటి కేంద్ర హోంమంత్రిగా పనిచేసిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ దేశ రక్షణ, సమగ్రత కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ కుమార్, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని దిగుపల్లి పంచాయతీ ఎగువ గాజులు వారి పల్లి, సమీపంలో గల ఎర్రకుంటను సదరం చేసి కట్టను తొలగించి మామిడి మొక్కలు టెంకాయ చెట్లను రాత్రికి రాత్రి నాటేశారు. రాజకీయ అండదండలతో అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులపై చర్యలు చేపడతామని తెలిపారు. గుట్టలు ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కేసులు తప్పవని రెవెన్యూ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు వీఆర్వో వీఆర్ఏ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర - పుత్తూరు :పుత్తూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నందు శుక్రవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు భారతరత్న, మాజీ ప్రధాని, స్వర్గీయ ఇందిరాగాంధీ వర్థంతి నగరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్, మాజీ కౌన్సిలర్, సికె కార్తికేయన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్, ఉపాధ్యక్షులు దేశయ్య, పుత్తూరు రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశవులు, వడమాలపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక, కర్షక, ఉద్యోగ సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఏ. భాగ్యరాజ్, నాయకులు తడుకు పంచాయతీ గూళ్లూరు ఏకే శేఖర్, వేపగుంట సుధాకర్, నంది మంగళం పళణి తదితర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-వెంకటగిరి: ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం వెంకటగిరి మున్సిపాలిటీలో జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ సెక్రెటరీ చిందుకూరు బాలాజీ, జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కల్లూరుజన్ మాట్లాడుతూ ఈరోజు భారతదేశంలో ఒక పండుగను కార్మికులు చేసుకుంటున్నారు కార్మికులను ఉద్దేశించి వారు మాట్లాడారు నాటి నుంచి నేటి వరకు చట్టాలను సాధించుకుంటూ వస్తున్నటువంటి ఘనత ఏఐటీయూసీకి మాత్రమే దక్కిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ప్రభుత్వం ఇవ్వాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక, నాయకులు, నరేష్ నాగేశ్వరరావు, రాజేష్, మునిరాజా, జానాశ్రీను, వేణు, సుబ్రహ్మణ్యం, ఈశ్వరయ్య, చంద్రశేఖర్, చలపతి పాల్గొన్నారు.

రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ లో పోలీస్ అమవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది, ఈ రక్తదాన శిబిరాన్ని డీఎస్పీ చెంచుబాబు చేతులు మీదుగా ప్రారంభించారు, ఈ సందర్భంగా డిఎస్పి చెంచు బాబు మాట్లాడుతూ రక్తదానం చేయడమంటే ప్రాణదానం చేయడం అని ఎంతోమంది ప్రమాదాలు జరిగినప్పుడు సరైన సమయంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటివారిని ప్రాణాపాయం నుండి కాపాడేందుకే ఇలాంటి రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో సిఐ మురళీకృష్ణ రక్తదానం చేసి అందరికి స్ఫూర్తిగా నిలిచారు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు యువకులు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా వచ్చి రక్తాదనం చేయడం జరిగింది, సూళ్లూరుపేట ఎస్సై బ్రహ్మనాయుడు అద్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డాక్టర్ రమేష్ పాల్గొన్నారు.

అంటరానితనం నిర్మూలనకు కృషి చేద్దాం

విశాలాంధ్ర-పలమనేరు: అంటరానితనం నిర్మూలనకు కృషి చేద్దాం మనుషులందరినీ ఒకటి చేద్దామని మండల తహసిల్దార్ ఇన్బనాదం పేర్కొన్నారు. శుక్రవారం టీ ఒడ్డురు గ్రామంలో ఎస్సీ ఎస్టీ మానిటరీ కమిటీ సమావేశం తాసిల్దార్ అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు ఉన్నతవర్గాల తో సమానంగా అనగారికి వర్గాలను సమానంగా అభివృద్ధి పొందాలని సూచించారు. ప్రతి ఒక ఎస్సీ ఎస్టీ ఉన్నత శ్రేణిలో ఎదగాలని కోరారు. అదేవిధంగా స్థానిక మానిటరింగ్ కమిటీ సభ్యులు శివాడి గోవిందు సమావేశంలో ఎస్సీ ఎస్టీ కోలపోళ్ల అసైన్మెంట్ భూములను కాజేతపై ప్రత్యేక అధికారులు నియమించి, విచారణ జరిపి వారాల భూములు వాళ్లకే అందజేయాలని ఈ విషయంలో రెవెన్యూ సిబ్బంది చేయాలని సూచించారు. పలువురు అధికారులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అభివృద్ధికి ప్రభుత్వం వెంటనే కట్టుబడి ఉంటుందని వివరించారు. డిప్యూటీ ఎంపీడీవో బాలాజీ, పంచాయతీరాజ్ ఏవో అగ్రికల్చర్ విద్యుత్ శాఖ అధికారి సాంఘిక సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, విద్యాశాఖ, పశువులు శాఖ, అటవీ శాఖ, పోలీస్ శాఖ, ఐకెపి, హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలోని అన్ని గ్రామాల్లో క్లోరినేషన్ పనులు

విశాలాంధ్ర-తడ: తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో శుక్రవారం తడ మండలంలోని వేనాడు పెరియవట్టు, రామాపురం, తడ, పంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టామని పంచాయతీ అభివృద్ధి అధికారి శేఖర్ నాయక్ తెలిపారు. ఈ క్రమంలో పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో శానిటేషన్ మరియు సూపర్ క్లోరినేషన్ లో భాగంగా బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నామన్నారు. ముఖ్యంగా తాగునీటి ట్యాంకులను శుభ్రం చేసి, క్లోరినేషన్ చేయిస్తున్నామని తెలిపారు. క్లోరినేషన్ జరిగే ప్రాంతాలను పర్యటించి పంచాయతీ సిబ్బందికి పలు సూచనలను అందించారు.

వైష్ణవి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-చౌడేపల్లి: పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి మొక్కు చెల్లించుకున్న భక్తులు ఆలయ అర్చకురాలు శ్రావణి ఉదయమే అమ్మవారికి పంచామృత అభిషేకం చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. శుక్రవారం ఉభయదారులుగా నుంజర్లపల్లి కు చెందిన లవ కుమార్ ధర్మపత్ని వినీత గా వ్యవహరించారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ తీర్థప్రసాదాలు అందజేశారు.

బైపాస్ రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు నగరపాలక పరిధిలో కట్టమంచి - సాంబయ్య కండ్రిగ బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సుమిత్ కుమా ర్ అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ సాంబ య్య కండ్రిగ వద్ద రోడ్డు పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. రోడ్డుకి ఇరువైపులా కరెంటు స్తంభాలను తొలగించాలని, రోడ్డు విస్తరణకు అనుగుణంగా ఆక్రమణల తొలగింపు పనులు వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనులు వేగంగా చేపట్టాలని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదే శించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీనగర్ కాలనీ వాసులు కలెక్టర్‌ను కలిసి కాలనీలో కాలువలు నిర్మించాలని కోరారు. కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయా లని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందవద్దు :కలెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: జిల్లాలోని రైతులకు ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జిల్లా వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు, ఏపి మార్క్ ఫెడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పవన్, వ్యవసాయ సహాయ సంచాలకులు ధనుంజయ రెడ్డి, విజిలెన్స్ అధికారి రామాంజనేయ రెడ్డి, ఎరువుల కంపెని ప్రతినిధులు మురళి, ఉమామహేశ్వర్ రెడ్డితో కలిసి జిల్లాలో ఎరువుల సరఫరా పై సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం జిల్లాలో యూరియా- 7969 మెట్రిక్ టన్నులు, డిఏపి-1086 మెట్రిక్ టన్నులు, ఎంఓపీ-527 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్-5877 మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్పి-1328 మెట్రిక్ టన్నులు అందుబాటులో వున్నాయని సకాలంలో ఎరువుల సరఫరా చేయాలన్నారు. యూరియా కార్డుల ద్వారా ప్రతి రైతుకి ఎకరాకి 3 బస్తాలు అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేశారు.

అన్నదాత సుఖీభవ పథకంలో..

పెండింగ్ దరఖాస్తులు త్వరగా పూర్తిచేయాలి

వేగవంతం ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ : కలెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: అన్నదాత సుఖీభవ పథకంలో రైతుల పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారు లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో డీఆర్ఓ నరసిం హులతో కలిసి ఆర్‌డీఓలు, తహసీల్దార్లు, వ్యవసాయ అధికారులు, వీఆర్వోలు, వీఏవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు లబ్ధి చేరేందుకు తహసీల్దార్ లాగిన్‌లలో ఉన్న వెబ్‌ల్యాండ్ కరెక్షన్ పెండింగ్ ప్రక్రియను తక్షణం పూర్తి చేయాలని తెలిపారు. రైతుల కెవైసి పెండింగ్, ఆధార్, బ్యాంక్ లింక్ సమస్యలు, మ్యుటేషన్ వంటి కారణాలతో జిల్లాలో 57,096 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వీటివల్ల అర్హ రైతుల ఖాతాల్లో నగదు జమ కాలేదని పేర్కొన్నారు. వెబ్‌ల్యాండ్ కరెక్షన్లు రైతులు ఉచితంగా చేయించుకోవచ్చని, వీఆర్వోలు, వీఏవోలు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడతను నవంబర్‌లో, మూడవ విడతను జనవరిలో రైతుల ఖాతాల్లో జమ చేయనుందని, పెండింగ్ ప్రక్రియ పూర్తయితే అర్హులందరికీ లబ్ధి చేరుతుందని తెలిపారు. తహసీల్దార్లు, వీఆర్వోలు, వీఏవోలు వారం రోజుల్లోపే పెండింగ్ దరఖాస్తుల పరిష్కారాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్‌డీఓలు వెబ్‌ల్యాండ్ కరెక్షన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, క్రాప్ బుకింగ్, సూపర్ చెక్ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తయితే పీఎం కిసాన్ నగదు రైతుల ఖాతాల్లో జమ అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్, సహాయ వ్యవసాయ అధికారి ధనంజయ రెడ్డి, జిల్లా కోఆపరేటివ్ అధికారి నాగవర్ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో శ్రీవారి వైద్య సేవ

- శ్రీవారి సేవపై టీటీడీ ఈఓ సమీక్ష

- డిసెంబర్ నెలలో ట్రైనర్లకు శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : శ్రీవారి సేవను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికా రులను ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో శ్రీవారి సేవపై అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మంలతో కలసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి సేవకులకు మెరుగైన శిక్షణ ఇవ్వడం ద్వారా తిరుమలకు వచ్చే వేలాది మంది భక్తులకు చక్కటి సేవలు అందించవచ్చని ఆయన అన్నారు. అదేవిధంగా ఐఐఎం అహ్మదా బాద్ మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్లానింగ్ శాఖకు సంబంధించిన ముఖ్యమైన శిక్షకులతో వచ్చే నవంబర్ నెలలో శిక్షణకు సంబంధించి ఆడియో, వీడియో విజువల్స్, ట్రైనింగ్ మెటీరియల్ సిద్ధం చేయాలన్నారు. ఇదివరకే ఆన్ లైన్ ద్వారా బుక్ చేసుకున్న గ్రూప్ సూపర్వైజర్లు, ట్రైనర్లకు డిసెంబర్, జనవరి మాసాల్లో ట్రైనింగ్ ఇవ్వాలన్నారు. ఈ ట్రైనింగ్ లో శ్రీ వేంకటేశ్వర వైభవం, తిరుమల సమాచారం, మన సనాతన ధర్మం, విలువలు, మేనేజ్మెంట్, లీడర్ షిప్, సేవ తత్పరత తదితర అంశాలపై శిక్షణ ఇవ్వాల్సిన అవసరముందన్నారు. తిరుపతి, తిరుమలలో ఉన్న టీటీడీ ఆస్పత్రుల్లో ముఖ్యంగా అశ్వినీ ఆసుపత్రి, ఆయుర్వేద, స్విమ్స్, బర్డ్, చిన్న పిల్లల ఆసుపత్రుల్లో రోగులకు సేవ చేసేందుకు శ్రీవారి వైద్య సేవను త్వరలోనే ప్రారంభించాలని ఆయన టీటీడీలోని వివిధ ఆస్పత్రుల డైరెక్టర్లకు సూచించారు. ఇందుకు సంబం ధించి శ్రీవారి వైద్య సేవా సెల్ ను ప్రత్యే కంగా ఏర్పాటు చేయాల న్నారు. అదేవిధంగా ఎస్వీ గోసంరక్షణ శాలలో కూడా శ్రీవారి సేవకులు గోసేవను చేయడానికి వీలుగా తగు చర్యలు తీసుకో వాలన్నారు. దేశంలోని టీటీడీ ఆలయాల్లో శ్రీవారి సేవా సేవకులతో భక్తులకు సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చెన్నై, హైదరాబాద్, వైజాగ్, కన్యా కుమారి, బెంగుళూరు లాంటి ప్రాంతాల్లో ఉన్న శ్రీవారి ఆలయాల్లో మొదటి విడతగా శ్రీవారి సేవ ప్రారంభించాలని, తదనంతరం మిగతా ఆలయాల్లో కూడా దశలవారీగా శ్రీవారి సేవను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన సీపీఆర్వో డాక్టర్ టి.రవిని ఆదేశిం చారు. ఈ సమావేశంలో ఐటి జీఎం ఫణి కుమార్ నాయుడు, బర్డ్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ జగదీష్, స్విమ్స్ డైరెక్టర్ డా. ఆర్.వి. కుమార్, పద్మావతి చిన్న పిల్లల ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నర్మద, అశ్విని ఆసుపత్రి సివిల్ సర్జన్ డా. కుసుమ కుమారి, ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణు దీక్షిత్, ఐఐఎం ప్రతినిధులు, రాష్ట్ర ప్లానింగ్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో

ఘనంగా ఆయుధపూజ

- ప్రస్తుతం ఎస్.వి అన్నప్రసాదం ట్రస్టులో రూ.2300 కోట్లు ఉన్నాయి

- గత ఆరు నెలల్లో భక్తులు రూ. 180 కోట్లు విరాళాలు అందించారు

- టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్‌లో శు క్రవారం ఆయుధ పూజ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ పాల్గొన్నారు. ముందుగా వేద మంత్రోచ్చారణ మధ్య శ్రీ పద్మావతి, శ్రీ వేంకటేశ్వరుని చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వ హించి అన్నప్రసాదాల తయారీకి వినియోగించే యంత్రాలు, పాత్రల కు పూజలు చేశారు. అనంతరం అన్నదానం సిబ్బందిని ఈవో సన్మా నించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో 1985లో నిత్యాన్నదాన పథకం ప్రారంభించగా 1994లో శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుగా మార్చడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ ట్రస్టులో రూ.2300 కోట్లు నిధులు ఉన్నాయని తెలిపారు. గత ఆరు నెలల్లో రూ.180 కోట్లు విరాళం అందించారని చెప్పారు. తిరుమలకు విచ్చేసే భక్తులందరికీ నాణ్యమైన అన్న ప్రసాదాలను అందిస్తున్నామన్నారు. ఇందుకు కృషి చేస్తున్న అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఇటీవల జరిగిన బోర్డు సమావేశంలో దేశవ్యాప్తంగా టీటీడీ పరిధిలోని అన్ని ఆలయాల్లో నిత్యాన్నదానం చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. తిరుమలలో అన్న ప్రసాద కేంద్రంలో మరింత మంది సిబ్బందిని నియమించేందుకు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా దేవాలయాల నిర్మాణంపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ ధర్మ ప్రచారంలో భాగంగా శ్రీవాణి ట్రస్టు ద్వారా 5000 వేల ఆలయాలు నిర్మించేందుకు గత బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దేవాలయాల నిర్మాణానికి అందు బాటులో ఉన్న స్థలం ఆధారంగా రూ.10 లక్షలు, రూ.15 లక్షలు, రూ.20 లక్షలుగా మూడు రకాలుగా కేటాయించాలని నిర్ణయించా మని చెప్పారు. ఇందుకు సగటున ఒక ఆలయానికి రూ.15 లక్షల అంచనా వ్యయంతో మొత్తం రూ.750 కోట్లు కేటాయించేందుకు బోర్డు ఆమోదం తెలిపిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు రాజేంద్ర, సోమన్నారాయణ, ఈఈ సుబ్రహ్మణ్యం, క్యాటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి, ఇతర కార్యాలయ సిబ్బంది, క్యాటరింగ్ సిబ్బంది, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా

ఘనంగా రన్ ఫర్ యూనిటీ ర్యాలీ

- తిరుపతిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: భారత తొలి ఉపప్రధానమంత్రి, ఉక్కుమనిషి, భారతరత్న సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'రన్ ఫర్ యూనిటీ' ర్యాలీని ఘనంగా నిర్వహించారు. పోలీస్ గ్రౌండ్ నుండి ఎంఆర్‌పల్లి కూడలి వరకు సాగిన ఈ ర్యాలీలో విద్యార్థులు, పోలీసులు, నగర ప్రజలు పాల్గొన్నారు. ముందుగా పోలీస్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన పటేల్ చిత్రపటానికి జిల్లా అదనపు ఎస్పీలు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అదనపు ఎస్పీ శాంతి భద్రతలు, రవి మనోహర్ ఆచారి సర్దార్ పటేల్ సేవలను స్మరించి ఆయన త్యాగాలను కొనియాడారు. ఈ ర్యాలీని అదనపు ఎస్పీలు రవి మనోహర్ ఆచారి, నాగభూషణ రావు, శ్రీనివాసరావు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ.. సర్దార్ పటేల్ దూరదృష్టి, దేశభక్తి భారత ఐక్యతకు పునాది. ఆయన స్ఫూర్తితో 'దేశం ఒక్కటే' అన్న భావనను బలపరచడమే ఈ రన్ ఫర్ యూనిటీ ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు చంద్రశేఖర్, భక్తవచలం, శ్యామసుందర్, రామకృష్ణ చారి, ప్రసాద్, శ్రీలత, చిరంజీవి, కవిత, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, నగర ప్రజలు పాల్గొన్నారు.